PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి


సమగ్ర తెలుగు దినపత్రిక

DK MEDIA
approved by Govt of INDIA, TELANGANA
OUR SERVICES
* NEWS PAPER * DK ADS & PROMOTIONS
* NEWS CHANNEL * DK PRINTERS
* DK GRAPHICS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 16 శుక్రవారం, ఆగస్టు 14 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

## కాంగ్రెస్ ఉన్నంత కాలం దేశంలో
# లౌకికవర్గాలకు మనుగడ

■ బంజారాహిల్స్‌లోని మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
■ బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదని విమర్శ
■ హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడనని, రెండు కళ్లలా చూస్తానని స్పష్టం




కాంగ్రెస్ అంటే సెక్యులర్ పార్టీ అని హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తుందని సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చిందని తెలిపారు. బంజారాహిల్స్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమ్మిట్‌లో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అజారుద్దీన్‌లు పాల్గొన్నారు. లౌకిక వర్గాలకు మనుగడ ఉంటుంది : ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం సర్టిఫికెట్లు చూసి కాదని, నైపుణ్యాలు చూసి ఉద్యోగం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీలకు రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించారని, మైనార్టీ రిజర్వేషన్ల రద్దుకు హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించారని రేవంత్ రెడ్డి తెలిపారు. మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేయడంలో మోదీ, అమిత్‌షా విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ వస్తే మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్‌షా చెప్పారని, గుజ రాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరామని అన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం దేశంలో లౌకిక వర్గాలకు మనుగడ ఉంటుందని, లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. వాళ్లు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేస్తారు : బీఆర్ ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదని, ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారని సీఎం విమర్శించారు. డబ్బులున్న వాళ్లు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేస్తారని, ప్రశ్నపత్రాలు కొనుగోలు చేసిన వారి నియామకానికి గతంలో కృషి చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిని చేసిందని, తమ అనుయాయులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను చేశారని ఆరోపించారు.

## ఢిల్లీ ఎర్రకోట దాడి వెనుక
# ఉగ్రవాద సంస్థ ఆల్‌ఖైదా.



ఢిల్లీ: ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో 11 మంది ప్రాణాలు తీసిన ఘోర ఉగ్రవాద పేలుడు ఘటనపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నివేదిక అంతర్జాతీయ స్థాయిలో ఒక కీలక విషయాన్ని ధృవీకరించింది. ఈ విధ్వంసకర దాడికి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఆల్‌ఖైదా అనుబంధ విభాగమే బాధ్యత వహించిందని నివేదిక స్పష్టం చేసింది. భారత జాతీయ దర్యాప్తు సంస్థ () ముందే ఊహించిన ఈ దాడుల వెనుక ఆల్‌ఖైదా నెట్‌వర్క్ ఉందని, ప్రస్తుతం ఐరాస విడుదల చేసిన అంతర్జాతీయ నివేదిక ఆధారా లతో సహా మొహరు వేసింది. ఎర్రకోట దాడి -- ఉగ్ర కదలిక లు..నవంబర్ 10, 2025న ఎర్రకో ట సమీపంలో వాహనంలో అమర్చిన పేలుడు పదార్థం ద్వారా ఈ విధ్వం సం జరిగింది. సూత్రధారి ఆత్మహుతి: ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూని వర్సిటీకి చెందిన మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉమర్ ఉన్-నబీ ఈ దాడికి ప్రధాన సూత్రధారిగా ఎన్ఐఏ గుర్తించగా, అతడు కూడా ఆ పేలు డులోనే మరణించాడు. చిన్న చిన్న విభాగాలుగా విస్తరణ: భారత ఉపఖండంలో ఉన్న ఆల్‌ఖైదా విభాగం పెద్ద సంఖ్యలో కాకుండా, రక్షణ దళాల కంటపడకుండా ఉండేందుకు చిన్న చిన్న స్వతంత్ర విభాగాలుగా విడిపోయి దాడులకు పథకం రచిస్తోందని ఐరాస తెలిపింది. బంగ్లాదేశ్ వ్యాప్తి యత్నాలు: దక్షిణాసి యాలో తన స్థావరాన్ని పెంచుకునేందుకు బంగ్లాదేశ్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ను పునరుద్ధరిం చేందుకు ఆల్‌ఖైదా యత్నిస్తోందని హెచ్చరించింది.

## 190 కిమీ ఔటర్, 96 కిమీ ఇన్నర్ రింగురోడ్డు
# కేంద్రం మంజూరు చేసింది



అమరావతి: 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 190 కిలోమీటర్ల అవుటర్, 96 కిలో మీటర్ల ఇన్నర్ రింగురోడ్డును కూడా కేంద్రం మంజూరు చేసిందన్నారు. సింధూ నాగరికత తరహాలోనే రాజధాని నగరంలో సీడ్ యాక్సెస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. 2047 నాటికి ఏపీని స్వర్ణాంధ్ర చేయాలన్న సం కల్పం తీసుకున్నామన్న సీఎం, మరి మీరు ఏం సంకల్పం చేస్తారని ప్రశ్నించారు. 80వ స్వా తంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేతిలో జాతీయ జెండా, మనస్సులో అజెండాతో సాధిం చాల్సిన లక్ష్యాన్ని సంకల్పం చేయాలని సూచించారు. ప్రజా ఉద్యమంగా తిరంగ ర్యాలీ: అనునిత్యం ప్రజల సంకల్పాన్ని నెరవేర్చుకునే ఆలోచనలు చేస్తే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మనకు స్వాతంత్ర్యం ఎందుకు వచ్చిందో అంతా మర్చిపోతు న్నామని అన్నారు. కేవలం జెండా వందనం ఒక్కటే కాదు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టటం ముఖ్యమని చంద్రబా బు స్పష్టం చేశారు. రైతులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు ఎవరైనా తమ ప్రాంతాల్లో కృషి చేయాలని కోరారు. ప్రతీ ఇల్లు, వాణిజ్య సంస్థ పైనా జాతీయ జెండా ఎగరాలన్నారు. మండల, అసెంబ్లీ నియోజ కవర్గాలు, జిల్లాల్లో తిరంగ ర్యాలీలు నిర్వహిం చాలని సూచించారు. ఓ ప్రజా ఉద్యమంగా తిరంగ ర్యాలీ జరగాలని, వచ్చే 21 ఏళ్లలో వికసిత్ భారత్?గా తయారు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## అనుమానాస్పద స్థితిలో ప్రైవేట్ స్కూల్
# ప్రిన్సిపల్ మృతి

### - మృతదేహంపై 27 కత్తిపోట్లు

నల్గొండ జిల్లా
కొండమల్లేపల్లి మండల కేంద్ర ంలోని జేబీ కాలనీలో వివాహిత దా రుణ హ త్యకు గురైన ఘటన కలకలం రేపిం ది. గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమా నిస్తున్నారు. మృతురాలిని కల్లు రూపారెడ్డి (48)గా గుర్తించారు. ఆమె స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సి పల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భర్త రాజేం దర్ రెడ్డితో కలిసి జేబీ కాలనీలో నివాసం ఉంటు న్నారు. హైదరాబాద్ నుంచి ఒంటరిగా తిరుగు ప్రయాణం : రూపారెడ్డి కుటుం బానికి హైదరాబాద్‌లోనూ సొంత ఇల్లు ఉంది. ఆమె కుమారుడు అభినవ్ రెడ్డి హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు తరచూ హైదరాబాద్‌కు వెళ్తుంటారు. గత శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో రూపారెడ్డి భర్తతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. అయితే భర్తకు అక్కడ ఉండటంతో ఆమె మంగళవారం ఉదయం కొండమల్లేపల్లికి తిరిగి వచ్చారు. రూపారెడ్డి సాధారణంగా సాయంత్రం 6.30 గ వరకు పాఠశాలలోనే ఉండేవారని తెలుస్తోంది. అయితే మంగళవారం తవసమీపంలోని తన ఇంటికి వెళ్లారు. ఆమె నుంచి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం అందలేదు.

## బీసీ మహిళలకు ఫ్రీగా ఆటోమేటెడ్
# కుట్టుమిషన్ల పంపిణీ

### - పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద, నిరుద్యోగ బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గానికి 1000 మంది చొప్పున, వంద శాతం సబ్సిడీతో ఆటోమేటెడ్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు సచివాలయం వేదికగా పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు : మహిళా ఆర్థిక స్వావలంభనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బలహీనవర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్న పొన్నం ప్రభాకర్,? సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. స్వయం ఉపాధి, టైలరింగ్, వ్యాపార అవకాశాలతో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. నియోజక వర్గా నికి 1000 మిషన్లు : రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి 1,000 చొప్పున మిషన్లు కేటాయించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను బీసీ మహిళలకు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. బీసీ మహిళలకు నియోజక వర్గానికి 1000 ఆటోమేటిక్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నాం. బలహీనవర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్స్ం. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది. - మంత్రి పొన్నం ప్రభాకర్?ఆధునిక ఆటోమేటిక్ మిషన్లు : పాతకాలపు చేతి మిషన్ల కంటే వేగంగా, తక్కువ శ్రమతో ఎక్కువ దుస్తులు కుట్టడానికి వీలుగా ఉండే ఆటోమేటిక్ కుట్టు మిషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తోంది.

## అభివృద్ధి కోసమే సీఎంకు
# మద్దతిచ్చా



కామారెడ్డి, ఆగస్టు 13: కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యాయం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా (గురువారం) కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఇటీవల తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయం దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. తనకు స్వార్థం ఉందంటూ బుద్ధిహీనులు ప్రచారం చేస్తున్నారని, స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. 'నా మాటల వెనుక రాజకీయం, రహస్యం లేదు. నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు. నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం' అని స్పష్టం చేశారు. అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రికి మద్దతు ఇచ్చానని ఎమ్మెల్యే అన్నారు. అన్నం పెట్టిన వాళ్లను మరిచిపోతే పుట్టగతులుండవన్నారు. కేసీఆర్ చేశారు కాబట్టే.. చేశారని చెప్పానని.. రేవంత్ రెడ్డి ఇచ్చినవి కూడా చెబుతానని తెలిపారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం తన నైజమని చెప్పుకొచ్చారు. పోరాటం చేస్తా తప్ప, తల వంచే రాజకీయం చేయనని స్పష్టం చేశారు. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎమ్మెల్యేకు ప్రభుత్వ సహకారం కావాలని.. ప్రభుత్వ సహకారం లేకుంటే ఏమి చేయలేమని పోచారం శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

## సభకు రాకుండా గదుల్లో
# కూర్చోవడానికా వచ్చేది



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు పూర్తిగా వాషౌట్ కావడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి విపక్ష సభ్యుల మాట వినేందుకు సిద్ధంగా లేరని దుయ్యబట్టారు. పార్లమెంట్ అంటే కేవలం కార్యాలయంలో లేదా ప్రత్యేక గదిలో కూర్చుని వ్యవహారాలు వినే ప్రదేశం కాదని, సభలోకి వచ్చి ఎంపీల సమస్యలు, డిమాండ్లు వినాలని ధ్వజమెత్తారు. గురువారం లోక్‌సభ నిరవధికం గా వాయిదా పడిన అనంతరం ఖర్గే మీడి యాతో మాట్లాడారు."ప్రధాని, హోంమంత్రి పార్లమెంట్‌కు రావడానికి సిద్ధంగా లేరు. ఒకవేళ వాళ్లు వచ్చినప్పటికీ తమకు కేటాయించిన ప్రత్యేక గదుల్లోనే కూర్చుంటున్నారు. అంతేకాదు, 'నేను లోపలే ఉన్నాను, మైకుల్లో మీ మాటలు వింటున్నాను' అని వారు చెబుతుంటారు. ధోరణి ప్రభుత్వంలో కనిపిస్తోందని ఖర్గే వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ఎవరి అహంకారం ఎక్కువకాలం కొనసాగదని, ప్రజలే సమాధానం చెబుతారని పేర్కొన్నారు.

## యూనిటీ మాల్ ఒప్పందంపై
# విచారణ జరగాలి



ఢిల్లీ: తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ. 202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలం గాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు. యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# డిపిఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తాం

- విమర్శల నివృత్తికే ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశం
- రూ.9.60 కోట్ల అవినీతి ప్రచారం అబద్ధం
- అబద్ధపు ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు సృష్టించొద్దు
- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** డిపిఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహి ంచిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వా మ్యంతో నిధులు మంజూరు కానున్నాయని పనుల అంచనాల ప్రకారమే కేంద్ర గ్రాంట్లు, రాష్ట్ర వాటా బ్యాంకుల రుణాల ద్వారా నిధుల సమీకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా లక్ష కోట్ల కేంద్ర సహాయంతోపాటు 25 శాతం కేంద్రం, 25 శాతం రాష్ట్రం, 50 శాతం బ్యాంకు రుణం ఉంటుందని ఇందులో భాగమైన 26 మున్సిపాలిటీల్లో ఖమ్మం కార్పొరేషన్‌కు రూ.2,670 కోట్ల రుణం వస్తుండగా కొత్తగూడెం కార్పొరేషన్‌కు రూ.600 కోట్ల రుణం అడిగామని వివరించారు. అభివృద్ధి పనుల నిధులపై కాకుండా కేవలం 'వివరణా త్మక ప్రాజెక్టు నివేదిక టెండర్'కు సంబంధించి కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని మండిపడ్డారు. రూ.600 కోట్ల అంచనా పనులకు 1.6 శాతం చొప్పున డిపిఆర్ టెండర్ ఒప్పందం కుదిరితే అందులో ఏకంగా రూ.9.60 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అజ్ఞానానికి నిదర్శన మన్నారు. రాష్ట్రంలో నల్గొండలో 1.6 శాతం, మహబూబ్‌నగర్‌లో రూ.1,000 కోట్ల పనులకు 1.5 శాతంతో ఇలాగే డిపిఆర్ ఒప్పందాలు కుదిరాయని గుర్తుచేశారు. ఇతర పట్టణాలు, మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానం లో టెండర్లు జారీ అయినప్పుడు లేని అవినీతి కేవలం కొత్తగూడెంలోనే ఎలా జరుగుతుందని అక్కడ కూడా అవినీతి జరిగినట్లేనా అని నిలదీశారు. ఆరు నెలల పసిపిల్ల లాంటి కొత్త గూడెం కార్పొరేషన్‌ను పురిటిలోనే చంపాలని కుట్రలు చేస్తున్నారని అసలు నిధులే విడుదల కాకుండా డిపిఆర్ ఫీజులో కోట్ల రూపాయల అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలన్నారు. కొందరు పనిగట్టుకొని ప్రజల్లో అపోహలు సృష్టించారని ప్రజల్లో ఉన్న సందేహాలు అపో హాలను నివృత్తి చేయడానికి ఆఫ్‌లైన్ డిపిఆర్ విధానాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. డిపిఆర్ శాతాన్ని 0.5 శాతానికి లేదా మరింత తగ్గించే సామర్థ్యం ఉన్నవారు ఆన్‌లైన్ టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. చుంచుపల్లి ఉమ్మడి పంచాయతీ 45 ఏళ్లుగా సీపీఐ అధీన ంలోనే ఉందని ప్రజాదరణ లేకపోతే తాము ఎన్నికల్లో గెలుస్తామా అని ప్రశ్నిం చారు. గతంలో ప్రపంచ బ్యాంకు రుణం (టీఎండీపీ) విధానాన్ని వ్యతిరేకించిన విష యాన్ని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు లేదా అధికా రులు ఎవరైనా తప్పులకు పాల్పడినా పేదలను మోసం చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని, అనవసర ఆరోపణలు చేస్తే వెంటాడతామని హెచ్చరించారు. పట్టణ ంలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా సంస్థలు, క్రీడా ప్రాంగణాలు, మౌలిక సదుపాయాల అభివృ ద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన వివరించారు. విలేకర్ల సమావేశంలో సిపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగం టి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కంచర్ల జమల య్య, నాయకులు ఎండి యూసుఫ్, ముని గడప వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరావు, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, గడ్డం శాంతిప్రియ, గడ్డం వెంకటేశ్వర్రావు, నామా కీర్తి, కూరపాటి సుధా కర్, బండి నర్సింహా, ధనలక్ష్మి, దుర్గయ్య, కళావతి, శ్యామల, మంద నాగమణి, మద్దాల హరిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మారు పేర్ల సమస్యను పరిష్కరించండి



- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి కార్మికుల(అలియాస్ )పేర్ల మార్పు ప్రక్రియను ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు సుదీర్ఘ కాలం గా పెండింగ్లో ఉన్న తమ తండ్రుల ఉద్యో గంలో పేర్ల మార్పు సమస్యను పరిష్కరి ంచాలని డిమాండ్ చేస్తూ కుటుంబాలు గురు వారం చేపట్టిన దీక్ష శిబిరాన్ని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో వెళ్లి సందర్శించి దీక్షలు చేస్తున్న సోదరులకు పూల మాలలు వేసి తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి మూలధనాన్ని అంది ంచే సింగరేణి సంస్థలో తమ చెమట రక్తాన్ని ధారాబోసి ఉత్పత్తిని పెంచి ఎన్నో లాభాలను అందిస్తున్న సింగరేణి కార్మికుల కుటుంబాలు సంక్షేమంతో సంతోషంగా ఉంటేనే సింగరేణి సంస్థ యొక్క పరువు ప్రతిష్టలు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యాజమాన్యంతో చర్చలు జరిపి ఈ పేర్ల మార్పు సమస్యను వెంటనే పరిష్కరించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగించాలని లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేసి భావ సార్వి ప్యత కలిగిన అన్ని సంఘాలను కలుపుకొని వారికి సంఘీభావంగా సమస్య పరిష్కరి ంచేంతవరకు కూడా పోరాటాన్ని కొనసాగి స్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ నాయకులు టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, వెను కబడిన తరగతుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సురేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భూపతి అశోక్, జిల్లా ఉపా ధ్యక్షులు మచ్చా పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి ఎనిగంట శ్రీనివాస్, బెస్ట్ సోషల్ ఆర్గనైజర్ అన్వర్ భాయ్ ,సాయికు మార్, దీక్ష చేస్తున్న ఉద్యమ నాయకులు అధ్యక్షులు శ్రావణ్ గౌడ్, దన్నడ్ రాజు, హరీష్, రాజేష్, అన్వేష్, అద్దంకి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కీలకమైన విభాగాలలో అవినీతి పెరిగిపోయింది

- ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు



**హనుమకొండ విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన విభాగాలలో పెద్ద ఎత్తున అవినీతి పెరిగిపోయిందని ఉన్న త పదవులలో ఉన్న వారిపై అవినీతి ఆరోప ణలు వెల్లు వెత్తుతున్నాయని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల, పౌరసరఫరాలు, మునిసిపల్ శాఖలు అవినీతికి అడ్డాలుగా మారిపోయినా యని ఈ శాఖలలో పని చేస్తున్న అధికారులు అందిన కాడికి దోచేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏసీబీ దాడులలో అవినీతి అధికారుల వద్ద కోట్ల రూపాయల అవినీతి సొమ్ము బయటపడుతుందని అభిప్రాయపడ నారు.పోలీస్ శాఖలో నలుగు రు డిఐజి స్థాయి అధికారులపై రాష్ట్ర డిజిపి నే స్వయం గా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకో వచ్చు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల పైన పర్సంటేజీలు వసూలు చేస్తున్నా రని, బినామీ కంపెనీల పేర్లతో కోట్ల రూపా యల విలువైన భూములను కేటాయిం పు చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పాలకులు పారదర్శకంగా ఉండట ంతో పాటు వివిధ కీలకమైన శాఖలలోని అధి కారుల అవినీతిని నియంత్రణ చేయటానికి చర్యలు చేపట్టకపోతే విలువైన ప్రజాధనం దోపిడీకి గురికావుటమే కాకుండా రాష్ట్రం యొక్క పరువు ప్రతిష్టలు కూడా దిగజారు తాయి కాబట్టి పాలకులు జవాబుదారితనంతో పనిచేయకపోతే నిరాశ నిస్పృహలకు లోనైన యువతఅవినీతిపైఉద్యమిస్తారని హెచ్చరిం చారు.

# సీతారామ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి

- నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ
- సీతారామ ప్రాజెక్టు పనులపై సుదీర్ఘ చర్చ
- జూలూరుపాడు టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- సాగర్ ఆయకట్టు పంటలకు మరోసారి నీటిని విడుదల చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సీతారామ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని మూడో నుంచి నాలుగో పంప్ హౌస్ మధ్యలో 532 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి జూలూరుపాడు టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం తో పాటుగా సాగర్ ఆయకట్టు పంటలకు మరోసారి నీటిని విడుదల చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరా లు, ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. సీతారా మ ప్రాజెక్టు ద్వారా రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవ ంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

**రూ.45 కోట్లతో 532 ఎకరాల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి...**

మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌ స్ వరకు నీటిని తరలించేందుకు అవసరమైన 532 ఎకరాల భూసేకరణ ప్రక్రియను రూ.45 కోట్లతో చేపట్టినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దమ్మపేట, అశ్వారావుపేట, ముల కలపల్లి మండలాల పరిధిలో ఈ భూసేకరణ పూర్తయితే ఆయా ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. సీతారా మ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. సంబంధిత పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలిఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల భూములన్ని సస్యశ్యామలం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయకట్టు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భూ సేకరణ, పైప్ లైన్ నిర్మాణం పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని విజ్ఞ ప్తి చేశారు. ములకలపల్లి మండలం కమలా పురంలోని మూడో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట మండలంలోని నాలుగో పంప్‌హౌ స్ వరకు కాలువ ద్వారా నీటిని తరలించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అయితే నాలుగో పంప్‌హౌస్ నుంచి దమ్మపే ట, అశ్వారావుపేట మండలాల్లోని చెరువులకు గోదావరి జలాలను కాలువల ద్వారా అందించే ప్రతిపాదనలకు బదులుగా పైప్‌లైన్ ద్వారా నీటిని అందించేలా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు రూపొందించాలని సూచిం చారు. పైప్‌లైన్ పనులకు అవసరమైన అంచ నాలు రూపొందించి నిధులు విడుదల చేసి పనులను చేపడితే భూసేకరణ వ్యయం తగ్గడంతో పాటు రైతులు తమ భూములను కోల్పోవాల్సిన అవసరం ఉండదని మంత్రి తుమ్మల వివరించారు.

**జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం చేయండి...**

జూలూరుపాడు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు జలాశయానికి నీటిని అందించాలని మంత్రి తుమ్మల కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసా గర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కొనసాగితే ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతుల పంటలను రక్షించ ందుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా మరోసారి సాగునీటిని విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై సానుకూ లంగా స్పందించిన నీటిపారుదల శాఖ మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెండు మూడు రోజుల్లో సాగర్ ఆయకట్టు పంటలకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు.సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పను లను వేగవంతం చేసి రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



- దేశభక్తి చాటిచెప్పిన శివనగర్ మండల తిరంగా బైక్ ర్యాలీ
- హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశభక్తిని చాటిచెప్పేలా శివనగర్ మం డల పరిధిలో 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీ ని ఈరోజు నిర్వహించారు. శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా బీజే పీ జిల్లా అధ్యక్షులు గంట రవికు మార్ హాజ ై, జెండా ఊపి ర్యాలీని ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి లో దేశభక్తి భావాన్ని పెంపొందించేం దుకే ప్రధాని నరేంద్ర మోడీ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. జాతీ య జెండా మన దేశ సార్వభౌమ త్వానికి, సమగ్రతకు ప్రతీక అని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ గౌరవాన్ని చాటా లని ఆయన కోరారు. శివనగర్ మండల పరిధిలోని 34, 35, 36, మరియు 27వ డివిజన్లలోని వీధుల గుండా ఈ బైక్ ర్యాలీ సాగింది. దేశభక్తి నినాదాలు, త్రివర్ణ పతాకాలతో డివి జన్ల వీధులన్నీ మార్మో గాయి. ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు బైరి శ్యాంసు ందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్య క్షులు మదా సు రాజు, మండల నాయకులు వైట్ల గణేష్, తమ్మిశెట్టి క్రాంతి కుమార్, పోశాల సతీష్, సుర శ్రీనివాస్, బోడకుంట్ల శివశ ంకర్, జన్ను ప్రభాకర్, పిట్టల వెంకన్న, మహిళా మోర్చా నాయకురాలు మార్త ఉషా రాణి, శెట్టి స్రవంతి, తోట సాగరిక మరియు జిల్లా, మం డల, డివిజన్ నాయకులు, కార్య కర్తలు పాల్గొ న్నారు.

# విద్యార్థులకు ఉచిత నోటుబుక్స్ పంపిణీ



**హనుమకొండ, విశాలజ్యోతి:** హనుమకొండ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళా శాల (కో- ఎడ్యుకేషన్)లో విద్యార్థులకు ప్రభు త్వం ఉచితంగా ఇచ్చినటువంటి నోటుబుక్స్ పంపిణీ కార్యక్రమం ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థితిలోకి వెళ్లా లని, సన్మార్గంలో నడవాలని, బావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ లక్ష్యం వైపు పయ నించాలని అన్నారు. ఇంటర్ దశలో ఉన్న విద్యార్థులు చెడు వ్యసనాలకు, డ్రగ్స్ కి అల వాటు పడకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు కే.శ్రీధ ర్, ఎన్. యాకూబ్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.రాజ్ కుమార్, లైబ్రేరియన్ కే. శ్రీదేవి మరియు కళాశాల సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మల్లాలని తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలు కూరగాయల సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సుజాతనగర్ మండలం సింగభూపాలెం, వేపలగడ్డ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి సంక్షేమ విద్యా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగభూపాలెం చెరువును సందర్శించిన కలెక్టర్ నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించారు. చెరువు పూర్తిస్థాయి నీటి మట్టం 19 అడుగులు కాగా ప్రస్తుతం 14.5 అడుగుల నీరు ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ చెరువు ద్వారా సుమారు 2,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని సూచించారు. పెసర కూరగాయల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాత అంజనాపురం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కూరగాయ పంటలు పెసర పత్తి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కాకరకాయ సొరకాయ తదితర కూరగాయల సాగును పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. ఎల్ నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులు వాటి ప్రభావం పంటల సాగుపై పడే అవకాశం తదితర అంశాలను రైతులకు వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగు చేపట్టకుండా తక్కువ నీటితో సాగు చేయగల పెసర వంటి ఆరుతడి పంటలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటలను చేపట్టాలని సూచించారు. సింగభూపాలెం గ్రామంలో సుమారు 600 ఎకరాల్లో కూరగాయలు, 300 ఎకరాల్లో పెసర సాగు జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. ఈ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి వనరులకు తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని తాగునీటి అవసరాలను కాపాడుతూ వున్న నీటిని పొదుపు చెయ్యాలన్నారు. అనంతరం సింగభూపాలెం గ్రామంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులతో పాటు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపడుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి దశలో గ్రామానికి మొత్తం 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 100 శాతం ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తయిందని 11 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. నిర్మాణం పూర్తయిన లబ్ధిదారు మిరియాల అరుణ ఇంటిని పరిశీలించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కోసం జరుగుతున్న సర్వేను పరిశీలించారు. దరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క ఆర్థిక పరిస్థితి కుటుంబ పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 220 దరఖాస్తులు అందగా ఇప్పటి వరకు 92 దరఖాస్తుల సర్వే పూర్తయిందని ఇందులో 61 పూరి గుడిసెలకు సంబంధించిన సర్వే పూర్తయిందని అధికారులు వివరించారు. మొత్తం దరఖాస్తుల్లో 10 దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు.

మిగిలిన దరఖాస్తుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేలో పూర్తి పారదర్శకత పాటిస్తూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు రెండో విడత ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏవోలు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సర్వే బృందాల సిబ్బంది గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసమే
# చైతన్య యాత్రలు

- 158 బహిరంగ సభలు దిగ్విజయంగా పూర్తి
- 460 గ్రామాలు, బస్తీల మీదుగా యాత్ర కొనసాగింది
- కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొడతాం
- ప్రజా చైతన్యంతోనే అసలైన మార్పు
- అప్రజాస్వామిక పాలనపై రాజీలేని పోరాటం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సిపిఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఈనెల 6 నుంచి వారం రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు చేపట్టిన జన చైతన్య యాత్రలు జిల్లా వ్యాప్తంగా అత్యంత విజయవంతమయ్యాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. గురువారం శేషగిరిభవన్'లో అయన మాట్లాడుతూ జిల్లాలోని 23 మండలాల పరిధిలో ఈ నెల 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఈ ప్రచార యాత్రలు ఉత్సాహపూరిత వాతావరణంలో సాగాయని ఆయన పేర్కొన్నారు. ఈ యాత్రల్లో భాగంగా వివిధ గ్రామాలు, మండల కేంద్రాలలో మొత్తం 158 బహిరంగ సభలను నిర్వహించామని, 460 గ్రామాలు బస్తీల మీదుగా పాదయాత్రలు ప్రచార కార్యక్రమాలు కొనసాగాయని వెల్లడించారు. వందమంది పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు యాత్ర బృందంగా పాల్గొని జయప్రదం చేశారని తెలిపారు. ఈ యాత్రల ద్వారా సుమారు మూడు లక్షల మంది ప్రజలను నేరుగా కలసి యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశాలను, ప్రజా సమస్యలపై పార్టీ పోరాట పంథాను వివరించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. దేశంలో పెరిగిపోతున్న ధరలు, నిరుద్యోగం, రాజ్యాంగ బద్ధ సంస్థల నిర్వీర్యం వంటి చర్యలకు నిరసనగా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి, ప్రజల హక్కు సాధనకు నిరంతరం ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. యాత్రల స్ఫూర్తితో సెప్టెంబర్ 1న ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే జాతీయ స్థాయి ధర్నా, బహిరంగ సభకు తరులుతామని స్పష్టం చేశారు.

# ఆర్ సి పెండింగ్ డిఏ లను
# వెంటనే ప్రకటించాలి



- సిపిఎస్ రద్దు చేయాలి
- 317 ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపాలి.
- టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం డిమాండ్.

**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రసంగిస్తూయు ఎస్ పి సి తలపెట్టిన నాలుగు దశల ఉద్యమ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం 12, 13 తేదీలలో మండలంలోని తహసీల్దారులకు మెమోరాండం సమర్పించడం. 21న జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం. 29న హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని అధ్యక్షులు చింతల లింగం కోరారు.

ఉద్యమాలు చేస్తే తప్ప మనం సమస్యలను సాధించుకోలేమని, పెండింగ్లో ఉన్న పి ఆర్ సి ని, డి ఏ లను ఈ హెచ్ ఎస్ లను కేవలం ఉద్యమం ద్వారా నే సాధించుకోగలుగుతామని, సి పి ఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలి, 190 జీవోను అమలుపరిచి 317ఉపాధ్యాయులను తమ సొంత జిల్లాలకు పంపాలని, సాధ్యమైనంత తొందరలో హెల్త్ కార్డులు జారీ చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సీనియర్ నాయ కులు కందుకూరి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తృప్తి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి అంజయ్య, గాంధారి మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో ప్రజల
# సమస్యలను పరిష్కరించాలి

- ప్రజలకు జవాబుదారులు అధికారులు
- సీఎం నమ్మకాన్ని ఎంపీడీవో లు నిలబెట్టుకోవాలి
- మండల నోడల్ అధికారుల (ఎంపీడీవో) శిక్షణ కార్యక్రమం
- పాల్గొన్న రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, ఇతర అధికారులు





**హైదరాబాద్, విశాలజ్యోతి:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోల (560 మంది ) శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల నుంచి వచ్చే ప్రజలతో ఓపికగా మాట్లాడి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే గురుతర బాధ్యత మండల నోడల్ అధికారి, వివిధ శాఖల మండల అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజలే దేవుళ్ళని వారికి సేవలు అందించడం అధికారుల కనీస బాధ్యత అని చిన్నారెడ్డి గుర్తు చేశారు. ఎంపీడీవో లకు మండల ప్రజావాణి నోడల్ అధికారిగా ఎంతో నమ్మకంగా నియమించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి విశ్వాసాన్ని వారు నిలుపుకోవాలని, ప్రజావాణి ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజావాణి పేదవారి సమస్యల పరిష్కార వేదికగా మారాలని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం ప్రజావాణి 75% సక్సెస్ రేటును సాధించిందని, ఇదే స్థాయిలో సమస్యలకు పరిష్కరిస్తూ జిల్లా, మండల స్థాయి ప్రజావాణి అదుకారులు కృషి చేయాలని చిన్నారెడ్డి సూచించారు. మండల స్థాయి ప్రజావాణిలో బాధ్యతలు నిర్వహించే అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తొలిసారిగా ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యమాలకు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని చిన్నారెడ్డి సూచించారు. సీఎం ప్రజావాణి మాదిరిగానే మండల స్థాయిలోనూ శాఖల వారీగా డెస్క్ లు, ప్రజల దరఖాస్తులు రాసేందుకు హెల్ప్ డెస్క్ లు, వైద్య సేవలు, తాగు నీరు ఏర్పాట్లు చేసుకోవాలని, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చిన్నారెడ్డి అన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రజల సమస్యలను ఓపికగా వింటే సగం సమస్య పరిష్కారం అయినట్లేనని, సమస్యల పరిష్కారం కోసం గట్టి చర్యలు చేపట్టాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణకు తీసుకోవాల్సిన అనేక అంశాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా నిపుణులు వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రణాళిక శాఖ డైరెక్టర్ షేక్ మీరా, సీఎం ప్రజావాణి ఏ.సీ.పీ. ఉమేందర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అధికారి సుశీల, సీఎం ప్రజావాణి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయండి

- కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన డాక్టర్ కడియం కావ్య.



**న్యూఢిల్లీ/వరంగల్, విశాలజ్యోతి:** వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అనుమతులను త్వరితగతిన మంజూరు చేసి, మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేసి పరిస్థితిని వివరించారు. వరంగల్, పరిసర ప్రాంతాల్లో సుమారు 12 వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సీజీహెచ్ఎస్ వైద్య సేవలపై ఆధారపడుతున్నారని ఎంపీ వివరించారు. వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ అందుబాటులో లేకపోవడంతో వైద్య సేవల కోసం 350 కి.మీ.కు పైగా దూరం ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, తరచూ వైద్య సేవలు అవసరమైన పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో ఆర్థిక అనుమతుల కోసం పెండింగ్‌లో ఉందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. భవనానికి సంబంధించిన ఫెయిర్ రెంట్ అసెస్‌మెంట్ ఇప్పటికే పూర్తయిందని, అద్దె ఫైల్‌కు ఆల్ ఇండియా రేడియో సీఈఓ ఆమోదం కూడా లభించిందని వివరించారు.

పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అను మతులను వెంటనే మంజూరు చేసి, మిగిలిన అధికారిక ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డా.విజ్ఞప్తి చేశారు. వరంగల్ లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తే వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగు లు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు.

# పోలీసుల దాడులు 15 లీటర్ల
# గుడుంబా స్వాధీనం



**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూరు మండలం భీముని తండాలో గుడుంబా తయారీ, విక్రయాలపై తొర్రూరు పోలీసులు తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఎస్సై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసు కున్నారు.అదేవిధంగా గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 250 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలు, అక్రమ మద్యం కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం తయారీ లేదా విక్ర యాల సమా చారం ఉంటేపోలీసులకు తెలి యజేయాలని కోరారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక


# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు

## కుట్రను అడ్డుకోవాలి మాజీ ఎంపీ బోయినపల్లి

**రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు కుట్రను అడ్డుకోవాలని, జీఆర్ఎంబీ ఎజెండా నుంచి అంశాన్ని వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్( డిమాండ్ చేశారు. తెలంగాణ హక్కులపై భంగం కలుగుతుంటే బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు మౌనంగా ఎందుకుంటున్నారని ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు సంబంధించిన అంశాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలోని పలు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం, ఆ అంశాన్ని జీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో చేర్చడం తీవ్ర ఆందోళన



కలిగించే విషయమని వినోద్‌కుమార్ అన్నారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తే తెలంగాణ రైతాంగం, సాగునీటి రంగం, రాష్ట్ర భవిష్యత్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.తెలంగాణ ఎంపీలందరూ వెంటనే ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి , తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాన్ని తొలగించేలా ఒత్తిడి తీసుకురావా లని డిమాండ్ చేశారు. పార్లమెంట్ వేదికగా కూడా ఈ అంశంపై తెలంగాణ తరపున గట్టి గా పోరాడాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడిపై విమర్శలు జీఆర్ఎంబీ బీఆర్ఎస్ పార్టీ బహిష్కరించాలని కోరుతోందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వినోద్‌కుమార్ విమర్శించారు.జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలన్నది బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేస్తే రాష్ట్రంలో తీవ్ర విపత్కర పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని వినోద్‌కుమార్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , రాష్ట్ర మాజీ చైర్మన్ గూడూరి ప్రవీ ణ్, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, రాజిరెడ్డి, నర్సిం హారెడ్డి , కిషన్, జక్కుల నాగరాజు, మురళి పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి గురించి ఉన్నదే మాట్లాడా

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



అనవసరంగా కాంగ్రెస్‌లో చేరాను.. 6 నెలల్లో బాన్సువాడలో పెండింగ్ సమస్యలు తీరుస్తానని రేవంత్ రెడ్డి చెబితేనే జాతీయ కండువా కప్పుకున్నానంటూ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఓ సమావే శంలో మరోసారి రేవంత్ గురించి పోచారం చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

రేవంత్ రెడ్డి గురించి ఉన్నదే మాట్లాడా.. అందులో రహస్యమేం లేదు.. నా ప్రజల కోసం నా జీవితం.. ప్రజల సంక్షేమం కోసమే నా ఆలోచన. కార్యకర్త బాధలను తీర్చాలనేదే నా ఆలోచన. దాని కనుగుణంగా నేను పని చేయాల్సి వస్తుంది తప్పితే.. నేను ప్రజల కోసం పార్టీ మారాను.. డబ్బుల కోసం కాదు నాకు ఎవరూ డబ్బులు ఇవ్వలేదు, నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు.. నాకు ఎలాంటి స్వార్థం లేదన్నారు పోచారం.

స్వార్థమనేది ఉంటే నేను రాజకీయం వదులుకుంటా.. కానీ ఇటువంటి దౌర్భాగ్యం పని నేను చేయను. పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రిని ఉత్తగనే కలిసిండా.. ఆయనకేదో స్వార్థం ఉందా.. అని రోజూ అంటరు. ఒకటి చెప్పండి ఏదైనా స్వార్థం ఉంటే నాకేమైనా డబ్బులు ఇచ్చిర్రా.. నేనేమైనా అమ్ముడుపోయిన్నా. అదే విషయం తెలియడానికి మాట్లాడినా.. వాస్తవం చెప్పాలంటే ఈ ఫంక్షన్ హాల్ ఇచ్చిర్రు. చెప్పాల్సి వస్తది.. అన్నంపెట్టినోడిని మరుస్తమా.. ఈ ఫంక్షన్ హాల్ కేసీఆర్ వల్ల వచ్చింది.. చెప్పొద్దా నా ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏదైనా చేస్తా.. అంటూ చెప్పుకొచ్చారు.

# కొడంగల్ ఎత్తిపోతల పథకంలో అవకతవకలపై

# లోకాయుక్తకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**నారాయణపేట :** నారాయణపేట, వికారాబాద్ జిల్లాల పరిధిలో చేపడుతున్న మక్తల్‌పథకంలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు గురువారం లోకాయుక్తకు ఫిర్యా దు చేశారుబాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో నారాయణ పేట మండలం పేరపల్ల గ్రామ శివారులో చేపట్టిన భూముల సేకరణలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపి



ంచారు.నకిలీ పాస్‌బుక్ లతో నష్ట పరిహారాన్ని కాజేసేందుకు కాంగ్రెస్ నాయకులు పన్నాగం పన్నారని విమర్శించారు. పేరపల్ల శివారులోని జయమ్మ చెరువులో నీరు నిల్వ చేయడం వల్ల కొంత మంది రైతులకు సంబంధించి భూములు కొల్పోకున్న, భూములు కోల్పోతున్నట్లు పేర్కొనడం, సర్వే నంబర్లు ఒక చోట ఉంటే భూములు ఒక చోట ఉన్నట్లు అధికారులు చెప్పడం రైతులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్టు పనుల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

విచారణలో అవినీతి, అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు తేలితే సంబంధిత అధికారులపై, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లోకాయుక్తను కోరినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ప్రతి రూపాయి ప్రజాధనం సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లోకాయుక్త విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.

## యూనిటీ మాల్ ఒప్పందంపై విచారణ

## జరగాలి ఎంపీ రఘునందన్ రావు

**ఢిల్లీ:** తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృ



ష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు.యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు.

# మహబూబాబాద్ జిల్లాలో రైలు ఢీకొని టీచర్ మృతి



**మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలోవిషాదం చోటు చేసుకుంది. పుష్‌పుల్ రైలు ఢీకొనిఉపాధ్యాయుడు దుర్మరణంచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మైనార్టీ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ టీచర్‌గా పని చేస్తున్న ఎండీ గౌస్‌మియా మహబూబాద్ రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

సమాచారం అందు కున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గౌస్‌మియా మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు.

# బీఆర్ఎస్ మాజీ మంత్రిని అడ్డుకున్న ఏపీ పోలీసులు

# పోతిరెడ్డిపాడుకు వెళ్తుండగా ఘటనా

**మహబూబ్‌నగర్ :** తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టేందుకు నంద్యాల జిల్లా పోతిరెడ్డిపాడు కు బయలుదేరిన బీఆర్ఎస్ ( మాజీ మంత్రి నిరంజన్ రెడని ఏపీ పోలీసులు అడ్డుకున్నారు. జూపాడు బంగ్లా నేషనల్ హైవే వద్ద కారును అడ్డుకుని పోతిరెడ్డిపాడుకు వెళ్లేందుకు అనుమతులు లేవని నిలిపివేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ నీళ్లను ఏపీకి దోచిపెట్టే బానిస ప్రభుత్వం తెలంగాణలో ప్రాజెక్ట్ మీద పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ చూద్దామని వచ్చాం. ఏపీ లో కూడా పంటలు పండాలి. అభ్యంతరం లేదు. కృష్ణానదిలో పోతిరెడ్డిపాడు ద్వారా నీళ్లు తీసుకుంటున్నారు. గ్రావిటీతో నాలుగైదు టీఎంసీలను రోజు తీసుకుంటున్నారని ఆరోపిం చారు.పోతిరెడ్డి



పాడు వద్ద 802 మీటర్లు అడుగునా నీళ్లుంటే తెలంగాణ వైపు మోటార్లతో ఎత్తిపోయాల్సి ఉండగా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. 162 కిలోమీటర్ల పొడవు ఉండే కాలువలో 102 కిలోమీటర్ల దూరం నీళ్లు వెళ్లలేదని పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలు దాచిపెడుతున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.బీఆర్ఎస్ హయాంలో శ్రీశైలంలో వంద టీఎంసీలు నీళ్లు ఉన్నపుడు కూడా నలభై టీఎంసీల నీటిని రైతులకు అందించామని వెల్లడించారు. ఏపీ పోలీసులు బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. పాలమూరు జిల్లాకు నీళ్లు దక్కకుండా చేస్తున్నారని, జిల్లా ఎమ్మెల్యేలు,మంత్రులు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### క్యాబ్ డ్రైవర్లు పాలిట శాపంగా మారిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లు కేటాయింపులు

ఇందిరమ్మ ఇళ్ల బిల్లు కేటాయింపు లులబ్ధిదారుల పాలిట శాపంగా మారింది. జీవనోపాధి కోసం క్యాబ్‌లు, మినీ వ్యాన్లు నడుపుతూ, ఉండేందుకు ఇళ్లు లేక ఇందిరమ్మ ఇల్లు కోసం పలువురు క్యాబ్ డ్రైవరు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు సమ యంలో వారిని అర్హులుగా నిర్ధారించిన కేద్ర ప్రభుత్వం తీరా ఇల్లు నిర్మించుకున్నాక బిల్లు మంజూరు చేసే సమయంలో అనర్హులుగా గుర్తిస్తున్నది. క్యాబ్ డ్రైవర్లను కారు ఓనర్లుగా చూపుతూ బిల్లు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. కారు అమ్మేసినా అందని బిల్లులు అందక పోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

వారికి నాలుగు చక్రాల వాహనం ఉందని, వారు పేదవారు కాదని బిల్లు చెల్లింపులో మెలికలు పెడుతున్నది. దీంతో వాహనం అమ్మేసి కొందరు, ఇతరుల పేర్లపై బదిలీ చేసి మరి కొందరు అఫిడవిట్లు సమర్పించినా ఫలితం దక్కకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 20 వేల మంది లబ్ధిదారులు




ఇదే జాబితాలో బిల్లు రాక ఇబ్బంది పడుతున్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు అర్హత ఉందంటేనే అప్పు చేసి ఇల్లు కట్టుకున్నామని, ఇప్పుడు అర్హులు కాదని బిల్లులు ఆపేస్తే తమ పరిస్థితి ఏంటని లబ్ధిదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ముఖంపై యాసిడ్ పోస్తా లేదా చంపేస్తా

# యువతిపై యువకుడి వేధింపులు

**హైదరాబాద్:** నిశ్చితార్థం రద్దు చేసుకుందని యువతిపై కక్షపెంచుకున్న యువకుడు మొహంపై యాసిడ్ పోస్తా.. లేదా చంపేస్తా అని బెదరింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే. .ఓ యువతి (33)హైదరాబాద్--వనస్థలిపురంలో ఉంటూ ఓ బీమా కంపెనీలో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నది. ఆమెకు తిరుపతికి చెందిన అంబావారి వంశీ అనే యువకుడు డేటింగ్ యాప్ ద్వారా యువతికి దగ్గరయ్యాడు. తాను రొమ్ము క్యాన్సర్‌కు విరుగుడు ఔషధాలు కనిపెట్టేందుకు అమెరి



కాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టాలని, డబ్బులు కావాలని నమ్మించి రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వీరిద్దరికీ నిశ్చితార్థం జరగగా, కట్నం మొత్తం అడ్వాన్స్‌గా చెల్లించాలని వంశీ యువతిని వేధించడం మొదలుపెట్టాడు. ఈ విషయం తన కుటుంబ సభ్యులకు చెప్పి యువతి నిశ్చితార్థం రద్దు చేసుకుంది.దీంతో వంశీ నిశ్చితార్థం రద్దు చేసుకుందని కోపంతో, ఆమె డ్రగ్స్‌కు బానిసైందని, ఆమె తమ్ముడు ఉగ్రవాదులకు డబ్బులు సమకూరు స్తాడని యువతి ఆఫీసుకు మెయిల్స్ పంపడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా, బయట కనిపిస్తే యాసిడ్ పోస్తానని లేదా చంపేస్తానని బెదిరించడంతో సదరు యువతి భయపడి ఇంట్లోనే ఉంటున్నది. జూన్ నెలలో పోలీసుల కు ఫిర్యాదు చేసినా వేధింపులు ఆగలేదని యువతి వాపోయింది. కాగా, ఈ నెల 4వ తేదీన యువతి తనను బెదిరిస్తుందని వంశీ తిరుపతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడ ంతో యువతిపై తిరుపతి పోలీసులు కేసు నమోదు చేశారు. తన వాదన వినకుండానే తిరుపతి పోలీసులు తనపై కేసు నమోదు చేశారని, 5వ తేదీన వనస్థలిపురంలోయువతి ఫిర్యాదు చేసిం

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.